జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 12-7-2025 పేజీలు : 13




## మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

"శుక్రవారం సభ"లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




# స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్



- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు - ఆర్డినెన్స్ తీసుక రావాలని కేబినెట్ నిర్ణయం
- స్థానిక సంస్థల్లో పెరగనున్న బీసీల ప్రాతినిధ్యం

**పెద్దపల్లి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్స్ తీసుకు రావాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడంతో స్థానిక సంస్థల ఎన్ని కలకు లైన్ క్లియర్ అయినట్లయ్యింది. ఈ ఆర్డినెన్స్‌పై ఎవరు కోర్టును ఆశ్రయించకుంటే సెప్టెంబర్ నెలాఖరు లోగా గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశాలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నెల రోజుల్లో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి సెప్టెంబర్ నెలాఖరు వరకు ఎన్ని కలు పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి గడువు విధించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీ కులగణన చేపట్టి విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వ హణలో జాప్యం అవుతున్నది. కులగుణన చేపట్టి ఆయా కులాల లెక్క తేల్చిన ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బీసీ డెడికేషన్ కమిషన్‌ను నియ మించింది. ఆ కమిషన్ సూచన మేరకు బీసీలకు 42 శాతం రిజర్వ్షన్ కల్పించాలని నిర్ణయించి మార్చిలో అసెంబ్లీలో విద్య, ఉద్యోగాలకు ఒక బిల్లు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు మరొక బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదం పొందారు. ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. అది ఆలస్యం అయ్యే సూచనలు ఉండడంతో 2018 పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 285 (ఏ)ను సవరించాలని నిర్ణయించింది. అలాగే ఎంపీ టీసీలు, సర్పంచ్ స్థానాలకు మండలం యూనిట్‌గా, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలకు జిల్లా యూనిట్‌గా, జడ్పీ చైర్మన్ స్థానాలకు రాష్ట్ర యూనిట్‌గా రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదం కోసం పంపించనున్నారు. గవర్నర్ ఆమోదం తెలిపితే ప్రభు త్వం ఈ రిజర్వేషన్లకు సంబంధించి జీవోను జారీ చేయనున్నది. ఈ జీవోను సవాల్ చేస్తూ ఎవరు కూడా కోర్టును ఆశ్రయించకుండా ఉండేందుకు ముందస్తుగా కోర్టులో కేవియట్ దాఖలు చేయాలని నిర్ణయించింది. బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడంతో స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యం పెరగనున్నది. ఇప్పటి వరకు సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లకు మించ రాదు. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు మాత్రం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పోనూ మిగతా బీసీలకు కల్పిస్తూ వస్తున్నారు. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 27 శాతం, ఎస్సీలకు 17 శాతం, 6 శాతం ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించారు.



## పర్యావరణ సంరక్షణ మనందరి బాధ్యత

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రతి ఒక్కరు బాధ్యతతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు

పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రాంగణంలో వన మహోత్సవం -2025 కార్యక్రమం కింద మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై 11:** పర్యావరణాన్ని సంరక్షించడం మనందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పరిసరాలలో పచ్చదనం పెంచే దిశగా మనమంతా సంయుక్తంగా కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని మొక్కలు నాటి వాటినీ సంరక్షించాలని అన్నారు.

మిగతా 2లో...



## కరీంనగర్ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించండి

ఇల్లందకుంట రామాలయం,

కొండగట్టు అంజన్న ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించండి

టీటీడీ బోర్డు చైర్మన్ నాయుడును

కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ బ్యూరో,జూలై 11, (ప్రజాజ్యోతి)** కరీంనగర్ లో టీటీడీ ఆధ్వర్యంలో భూమిపూజ చేసిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్.నాయుడుని కోరారు. కొద్దిసేపటి క్రితం బండి సంజయ్ తిరుమలలో టీటీడీ ఛైర్మన్ నాయుడును కలిశారు. గతంలోనూ బండి సంజయ్ టీటీడీ ఛైర్మన్ ను కలిసి ఈ అంశాన్ని ప్రస్తావించిన సంగతి తెలిసిందే.

మిగతా 8లో...

# మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**అందరూ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి**

**గర్భిణీ, బాలింతలు అంగన్వాడీ సేవలు వినియోగించుకోవాలి**

**స్వయం సహాయక సభ్యులు ఓపెన్ స్కూల్లో చేరాలి**

**"శుక్రవారం సభ"లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో,జూలై 11, (ప్రజాజ్యోతి)**

మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆకుకూరలు, కూరగాయలు తృణధాన్యాలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కోతిరాంపూర్ అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని అన్నారు. సుమారు 50 వేల ఖరీదు చేసే "ఆరోగ్య మహిళ" ఉచిత వైద్య పరీక్షలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు నెలలకు ఒకసారి చేయించుకోవాలని సూచించారు. దీనివల్ల అనేక వ్యాధులను ముందస్తుగా గుర్తించి ప్రాణాపాయం నుండి తప్పించవచ్చని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్షల ద్వారా ఏడాది కాలంలో 13 మంది మహిళలకు క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా మహిళా గ్రూపు సభ్యులు తప్పనిసరిగా ఈ సేవలు వినియోగించుకొని ఇతర మహిళలకు అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ, బాలింతలకు, పిల్లలకు అనేక సేవలు అందుతున్నాయని, ఆహారంతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్నారని, ఈ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు సంబంధించిన అన్ని మాత్రలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభిస్తాయని, ఖర్చు పెట్టి బయట కొనద్దని తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలను సంప్రదించినా ఈ మాత్రలను ఉచితంగా అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీలకు నాలుగు ఉచిత వైద్య పరీక్షలతో పాటు టీఫా స్కానింగ్ చేయిస్తున్నామని తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన స్వయం సహాయక సంఘాల సభ్యులు ఓపెన్ స్కూల్లో చేరి పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ జిల్లాలో ఏడాదికాలంగా నిర్వహిస్తున్న శుక్రవారం సభ ద్వారా అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుతున్నామని తెలిపారు. మహిళల కుటుంబ, ఆరోగ్య తదితర సమస్యలు ఏమున్నా శుక్రవారం సభలో వెల్లడించవచ్చని అన్నారు. ప్రభుత్వ పథకాలు, ఆరోగ్య పరీక్షలు, ఆహార నియమాలు, పిల్లలు ఆరోగ్యం పై శుక్రవారం సభలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ వేణుమాధవ్, సిడిపిఓ సబిత, వైద్యారోగ్య, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ సంరక్షణ మనందరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి ఒక్కరు బాధ్యతతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు**

**పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రాంగణంలో వన మహోత్సవం -2025 కార్యక్రమం కింద మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై 11:**

పర్యావరణాన్ని సంరక్షించడం మనందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పరిసరాలలో పచ్చదనం పెంచే దిశగా మనమంతా సంయుక్తంగా కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని మొక్కలు నాటి వాటినీ సంరక్షించాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్ లో ఎత్తైన మొక్కలు నాటాలని, వాటికి తప్పనిసరిగా ట్రీ గార్డ్ వంటివి ఏర్పాటు చేయాలని, రెగ్యులర్ వాటరింగ్ కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, మొక్కలను కాపాడటం మనందరి బాధ్యతగా ప్రజలు ముందుకు రావాలని, మన పనిగా భావించి మొక్కలను పెంచాలని, అప్పుడే గ్రీనరీ పెరుగుతుందని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు ఎన్ని బతుకుతున్నాయి అనేది కీలకమని అన్నారు. ప్రస్తుతం నాటుతున్న 550 మొక్కలు వచ్చే సంవత్సరం నిర్వహించే వన మహోత్సవం నాటికి కూడా బతకాలని అన్నారు. ఐ.టీ.ఐ లో వాకర్స్ ఎక్కువగా ఉన్నారని, వీరి సౌకర్యార్థం లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ను కోరారు. 10 లక్షల నిధులు మంజూరు చేసి వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పెద్దపెల్లి జిల్లా హెడ్ క్వార్టర్ లో నూతనంగా జరిగిన రొడ్డు నిర్మాణాల వెంబడి మొక్కలు నాటాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, సుల్తానాబాద్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, జిల్లా అటవీ అధికారి శివయ్య, ఆర్డీవో రంగారావు, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## 14న అగ్నివీర్ ఎస్.ఏ.సి.జి.డి అభ్యర్థులకు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ లో ఉచితంగా మెడికల్ క్యాంపు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై 11:**



జూలై 14న అగ్నివీర్ ఎస్.ఏ.సి.జి.డి అభ్యర్థులకు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ లో ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అగ్నివీర్ ఎస్.ఎస్.సి. జిడి అభ్యర్థుల కు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ లో జూలై 14న 18 రకాల మెడికల్ పరీక్షలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. అభ్యర్థులకు కళ్ళు , పళ్ళు, చెవి, ముక్కు సంబంధించిన పరీక్షలను ప్రముఖ వైద్య నిపుణులు చేస్తారని, హైట్ ,వెయిట్ చెస్ట్ లాంటి పరీక్షలను మాజీ సైనికులు నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అభ్యర్థులకు ఏమైనా చిన్నచిన్న మెడికల్ సమస్యలు ఉన్నచో వాటిని అధిగమించి వారు మెడికల్ పరీక్షలు ఉత్తీర్ణత సాధించడానికి పూర్తి అవకాశం ఉంటుందని తద్వారా అధిక సంఖ్యలో యువత సైన్యం, పారా మిలీటరీ బలగాలలోకి వెళ్లవచ్చని అన్నారు. ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమాన్ని యువత వినియోగించుకొని సైన్యంలో సేవలందించాలని జిల్లా కలెక్టర్ కోరారు . యువత కోసం నిర్వహించే ఈ వైద్య పరీక్షల నిమిత్తము ఏ అభ్యర్థి నుండి ఎలాంటి డబ్బులు తీసుకోవడం జరగదని, ఈ వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా ఉంటాయని, ఈ అవకాశాన్ని వినియోగించదల్చు కున్న యువత తప్పకుండా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ నిమిత్తం ఇతర వివరాలకై 8886304040, 957368 8952 నెంబర్లను సంప్రదించగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మహానంది అవార్డుల ప్రదానం

**కరీంనగర్ బ్యూరో,జూలై 11, (ప్రజాజ్యోతి)**



తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరో ఓనర్స్ అసోసియేషన్ 3వ, వార్షికోత్సవం పురస్కరించుకొని (మా తంబ) ఆధ్వర్యంలో వివిధ సేవా రంగాల్లో విశేష కృషి చేసిన రాష్ట్ర కన్వీనర్ చింతల రాజేశం కు రాష్ట్ర చైర్మన్ రాదండి వెంకటేష్ చేతుల మీదుగా మహానంది అవార్డు ప్రదానం చేశారు. ఈ మధ్యే కరీంనగర్లో లోని ఒక ప్రవేటు వేడుక మందిరంలో దాదాపు 62 మందికి అవార్డులు అందించగా అతిథులుగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, టీపీటీ ఏసీపీ బి.గంగాధర్, భాజపా అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్, భారాస నగర అధ్యక్షుడు హరిశంకర్, మాజీ కార్పొరేటర్ ఆకుల పద్మనరసన్న, మా తంబ రాష్ట్ర నాయకులు కనపర్తి మురళి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, ముఖ్య సలహాదారులు చంద్రశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీ

**కరీంనగర్ బ్యూరో, జూలై 11, (ప్రజాజ్యోతి)**



కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలు కరీంనగర్ ఈస్ట్ జోన్ బిజెపి నాయకురాలు తోట సునీత అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆంజనే య స్వామి దేవాలయంలో బండి సంజయ్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మారుతి నగర్ మున్సిపల్ కార్మికులకు నూతన బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోట సునీత అనిల్ మాట్లాడుతూ బిజెపి పార్టీ సిద్ధాంతాన్ని నమ్ముకొని రాజకీయ క్రమశిక్ష ణతో, ప్రజా ఆశీస్సులు, పైకి వచ్చిన దిగ్విజయనేత బండి సంజయ్ కుమార్ అని ఆమె కొనియాడారు. కార్పొరేటర్ నుండి కేంద్రమంత్రి వరకు బండి సంజయ్ కుమార్ ఎదిగిన తీరు, రాజకీయ ప్రస్థానం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చిందం శ్రీలత, క్రాంతి, ప్రసాద్, వంశీ, అన్వేష్, సన్నీ, బంటి తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, ఆర్డీఓ

**చొప్పదండి, జూలై 11(ప్రజా జ్యోతి):**



చొప్పదండి మండలం తాసిల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ శుక్రవారం సందర్శించారు. భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తహసీల్దార్ ను ఆదేశించారు. రైతులు ప్రజలు సమర్పించిన భూ సమస్యల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు.

## కేంద్రమంత్రి జన్మదిన వేడుకలు



**చొప్పదండి, జూలై 11(ప్రజాజ్యోతి):**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపిటిసిలు గొల్ల సునంద, గట్టయ్య, సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి, నరసింహారెడ్డి, బైరగొని కిట్టు గౌడ్, పెద్ది వీరేశం, ఎడ్ల సురేష్ ,బూత్ అధ్యక్షులు దామెర మధుసూదన్ రెడ్డి, గుండె వెంకటేష్, దయ్యాల శేఖర్, చాతర్ల శ్రీనివాస్, బద్దనపల్లి తిరుపతి, ఐద మారుతి, పాలోజి వెంకటరమణ, ఇరుకుల్లా రాజు, మొగిలి మహేష్, మొగిలి అంజయ్య, తమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం

### ఖనిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



**గోదావరిఖని , జులై 11 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ చేయడం పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం బాణాసంచా కాల్చారు. స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా,ఉపాధి, రాజకీయ, వ్యాపార రంగాలలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చారిత్రకంగా తీసుకున్న నిర్ణయం తీసుకుందన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల లక్షలాది బీసీల జీవితాల్లో వెలుగు నిండుతాయన్నారు. పార్టీ కార్పొరేషన్ చైర్మన్ గట్ల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాల్వ లింగ స్వామి, బొంతల రాజేష్,మహంకాళి స్వామి,తిప్పారపు శ్రీనివాస్, పెండ్యాల మహేష్,ఎండీ. ముస్తఫా,పాతపెల్లి ఎల్లయ్య,దీటి బాలరాజు,బొమ్మక రాజేష్,కొమ్ము వేణు,నజీమొద్దీన్, నాయిని ఓదెలు,కొప్పుల శంకర్,సింహాచలం,ధూళికట్ట సతీష్,గడ్డం శ్రీనివాస్,ఇండ్ల ఓదెలు,గౌస్,మోయిద్ సన్నీ,కౌటం సతీష్,దొంతుల కిరణ్,డేవిడ్,మాదరవేన కిరణ్ పాల్గొన్నారు.

# అప్పుడు ఆందోళన చేశాం.. ఇప్పుడు అభివృద్ధి చేస్తున్నాం

**ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన లబ్ది దారులను అధికారులు ఎంపిక చేశారు**

**640 డబుల్ బెడ్రూం ఇండ్లను త్వరలో పూర్తి చేసి లాటరీ పద్ధతిలో లబ్దిదారులకు కేటాయిస్తాం**

**బిఆర్ఎస్ పాలనలో అద్భుతాలు సృష్టించినట్లు ఇప్పుడవి ఆగిపోయినట్లు మాట్లాడుతున్నారు**

**బాధ్యతారాహిత్యంగా ఇష్టానుసారంగా పనులు చేసి ప్రజాధనం దుర్వినియోగం చేశారు**

**కవ్వంపల్లి,మేడిపల్లి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు ఆరోపణలు చేస్తున్నారు**

**రైతును అన్నిరకాలుగా ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**ఎమ్మెల్యే గంగుల మరియు బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యుల మాటలను ఖండించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి**

**కరీంనగర్ బ్యూరో,జూలై 11, (ప్రజాజ్యోతి)**




ఆనాడు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీగా ఆందోళన చేశాం ఈనాడు అధికార కాంగ్రెస్ ప్రభుత్వంగా అభివృద్ధి చేస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మరియు మాజీ శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా అభివృద్ధిపై ఓర్వలేక అనవసర ఆరోపణలు చేస్తున్నారని వాళ్ల పాలనలో అద్భుతాలు సృష్టిస్తే ఇప్పుడు అవన్నీ ఆగిపోయినట్టు మాట్లాడడం విడ్డూరంగా ఉందని పదేళ్లలో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసి మేడిగడ్డ ప్రాజెక్టు కట్టిన తొమ్మిది నెలల్లోనే కూలిపోయినట్టు వీళ్లు చేసిన అభివృద్ధి పనులు అదే విధంగా ఉన్నాయని నరేందర్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అధికారులు పూర్తి చేశారని అందులో అర్హులైన బిఆర్ఎస్,బిజెపి కార్యకర్తలతో పాటు అన్ని పార్టీల వాళ్లు ఉన్నారని టెక్నికల్ గా ఇందిరమ్మ కమిటీ నియామకం కొంత ఆలస్యం అయిందని త్వరలో అందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నట్టు గతంలో చింతకుంట లోని 640 డబుల్ బెడ్రూం ఇండ్ల విషయంలో ఆందోళన చేసింది వాస్తవమేనని పది సంవత్సరాలలో వాళ్ళు కట్టింది అవి మాత్రమే అని వాటిని కూడా పూర్తి చేసి ఇవ్వలేకపోయారని కాంగ్రెస్ ప్రభుత్వంలో సంవత్సరానికి 3500 చొప్పున అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఆ 640 డబుల్ బెడ్రూం ఇండ్లను కూడా త్వరలో పూర్తి చేసి లాటరీ పద్ధతిలో లబ్ధిదారులకు అందజేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే ముందు ప్రజలను మభ్య పెట్టేందుకు అక్కడక్కడ గుంతలు ఉన్న రోడ్లను కూడా తవ్వి పనులు ప్రారంభించినట్టు చూపించి ఓట్లు దండుకున్నారని అవన్నీ ఒకేసారి పూర్తి చేయాలని ఇప్పుడు డిమాండ్ చేస్తున్నారని నరేందర్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి విషయంలో రాజీపడకుండా ముందుకు వెళుతుందని తప్పకుండా అవి కూడా పూర్తి చేయడానికి కృషి చేస్తుందని అన్నారు. పాత మున్సిపల్ గెస్ట్ హౌజ్ ఏరియాలో నిర్మించిన బిల్డింగ్ పూర్తి చేయకపోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని పూర్తి చేయాలని ఆనాడు ఆందోళన చేస్తే ఆనాటి పాలకులు పట్టించుకోలేదని దాన్ని అందుబాటులోకి తేవడం కోసం 78 లక్షలతో త్వరలో పనులు ప్రారంభించబోతున్నామని నరేందర్ రెడ్డి తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన జేబులో ఇవ్వనప్పుడు సైకిళ్ల పంపిణీ మోదీ బర్త్ డే గిఫ్ట్ ఎలా అవుతుందని ఒకేసారి రెండు వేల సైకిళ్లు ఇవ్వడం వల్ల పిల్లలు ఆ సైకిళ్లు తీసుకెళ్లడానికి ఇబ్బందులు పడ్డారని సిక్ వాడి దగ్గర ఒక అబ్బాయి అదుపు తప్పి పడిపోవడం వల్ల ఆసుపత్రిలో చేర్పించి తల్లిదండ్రులు చికిత్స అందించారని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,దన్న సింగ్,దండి రవీందర్, ఆస్తాపురం రమేష్,కుర్ర పోచయ్య,అనిల్ కుమార్, సుదర్శన్,జొన్నల రమేష్, మాసూమ్ ఖాన్,అంజయ్య,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**కొనరావుపేట:జూలై.11(ప్రజా జ్యోతి)**



పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే విడుదల చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కొనరావుపేట మండల రెవెన్యూ అధికారి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీస వేతనం 10 వేల,రూపాయలు అమలు చేయాలని జిల్లా మధ్యాహ్న భోజన రంగం సంఘం సిఐటియు డిమాండ్ చేశారు. గత 4, నెలలుగ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, మరియు మెస్ చార్జీలు, కోడిగుడ్ల బిల్లులు, అలాగే గౌరవ వేతనం రాక మధ్యాహ్న భోజన కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలుగా గడుస్తున్న కూడా ఇచ్చిన మాట ఏదైతే ఉందో కనీస వేతనం మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయలు అమలు చేస్తామని మాటతప్పిందని. పలు సందర్భాలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు, నిరసనలు, వినతి పత్రాలు ఇచ్చిన కూడా ఈ ప్రభుత్వాలు కార్మికుల విషయంలో నిమ్మకు నీరెత్తునట్టు వ్యవరిస్తూ చోద్యం చూస్తుందని మరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పనులకు, అనేక రంగాలకు నిధులు కేటాయిస్తున్న సందర్భంలో పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిరోజు అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ మధ్యాహ్న భోజన కార్మికులు పెట్టుబడి పెట్టి పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తున్న కూడా మరి కార్మికుల విషయంలో ఈ రకంగా వ్యవహరించడం ప్రభుత్వాలకు సిగ్గుచేటని మధ్యాహ్న భోజన కార్మికులు కూడా ప్రభుత్వ నిర్లక్ష్యల మూలంగా మేము ఇక అప్పులు తెచ్చి వండి పెట్టడం మావల్ల కాదు అని చెప్పి అనేక గ్రామాలలో మానివేస్తామని చెప్పి ఆందోళన చేస్తున్నారని. మరి అదే జరిగితే పిల్లల పరిస్థితి ఒకసారి ప్రభుత్వాలు ఆలోచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇప్పటికైనా ప్రభుత్వాలు మేలుకొని తక్షణమే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్ మధ్యాహ్న భోజన కార్మికులు, బలమని, సుజాత, లావణ్య, కవిత,అనురాధ, పద్మ, లక్ష్మి, వసంత, సత్తవ్వ, శంకరయ్య, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# నగరం పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి కోయ శ్రీ హర్ష**

**ప్రతి డివిజన్ లో వారానికి రెండుసార్లు ఫాగింగ్ చేయాలి**

**రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,( ప్రజా జ్యోతి), జూలై 11:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ మరియు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మరియు రామగుండం కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు.నగర కార్పొరేషన్ పురపాలక కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ వసూళ్ల పై కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. అనంతరం శివాజీ నగర్ మార్కెట్ ఏరియా, కళ్యాణ్ నగర్ విద్యుత్ లైన్ పనులు, ఊర్వశి టాకీస్, సిరి ఫంక్షన్ హాల్ సమీపంలోని అడ్డగుంటపల్లి లో నిర్మాణం అవుతున్న డ్రెయిన్ డి సిల్టింగ్, మార్కండేయ కాలనీ, శాలపల్లి రోడ్డు ప్రాంతాలలో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు రామగుండం కార్పొరేషన్ ప్రత్యేక అధికారి కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నగరంలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు కృషి చేయాలని ఆదేశించారు. మురుగు కాల్వల డీసిల్టింగ్ రెగ్యులర్ గా చేయాలని అన్నారు . ప్రతి డివిజన్ పరిధిలో వారానికి రెండు సార్లు ఫాగింగ్ చేయాలని, అవసరమైన ఫాగ్గింగ్ యంత్రాలను అదనంగా కొనుగోలు చేయాలని,దోమల నివారణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. శివాజీ నగర్ మార్కెట్ ఏరియా పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని, బయట ఎక్కడ వ్యాపారాలు అమ్మకుండా మార్కెట్ లో మాత్రమే అమ్మేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఊర్వశి టాకీస్ సమీపంలోని డ్రెయిన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అడ్డగుంట పల్లి సిరి ఫంక్షన్ హాల్ వద్ద డ్రెయిన్ డి సిల్టింగ్ పనులు పరిశీలించి వాన కాలంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కళ్యాణ్ నగర్ లో విద్యుత్ పనుల తరలింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మార్కండేయ కాలనీ రోడ్డు వద్ద ఎక్కడ గుంతలు లేకుండా చూడాలని అన్నారు. శాలపల్లి రోడ్డు వద్ద 2 కోట్లతో నిర్మాణం అవుతున్న సిసి రోడ్ల పనులు నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహాన్ని పరిశీలించి వసతి గృహం లో ఉన్న వసతుల ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థులకు ఆధునిక బోధన మరియు నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్ఈ శివానంద్, ఈ. ఈ. రామన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై కేడీసీసీ బ్యాంక్ అవగాహన



**రామగిరి, జూలై 11 (ప్రజాజ్యోతి) :** మండలంలోని బేగంపేట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (కేడీసీసీ బీ) సెంటినరీ కాలనీ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత లావాదేవీలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ ఎల్.గాంధీ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, అనవసరమైన లింకులు, ఏపీకే ఫైల్స్ను ఓపెన్ చేయకూడద న్నారు. డిజిటల్ లావాదేవీలలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే ప్రజలు పొదుపు అలవాటు చేసుకోవాలని, పీఎంజేజేబీవై, పీఎంఎస్బీవై లాంటి బీమా పథకాల్లో చేరాలని చెప్పారు. అలాగే ఫిక్స్డ్ డిపాజిట్లపై బ్యాంకులో వడ్డీ రేట్లను వివరించారు. సీనియర్ సిటిజన్లకు 8.10 శాతం, ఇతరులకు 7.6 శాతం వడ్డీ ఇవ్వబడుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గోల్డ్ లోన్ పై గ్రాముకు రూ.6200 వరకు ఇవ్వబడుతోందని పేర్కొన్నారు. అనంతరం బ్యాంకు ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు లాంగ్ నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్క రాంకిషన్ రావు, ఉపాధ్యాయులు పద్మజ, సీతారాణి, స్వరూప, శ్రీదేవి, మంగ, శ్రీనివాస్, సంపత్ కుమార్, బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ సాగర్ పాల్గొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమానికి ఉత్సాహంగా హాజరయ్యారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**కొనరావుపేట:జూలై.11(ప్రజా జ్యోతి)** వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే అన్నారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిఎఫ్ఓ బాలమణి,విద్యార్థులు,అధికారులతో కలసి మొక్కలు నాటారు ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.చెట్లను మానవాళి అవసరాల కోసం నరికివేయడం అందుకు అనుగుణంగా మొక్కల పెంపకం చేపట్టకపోవడం కారణంగా ప్రస్తుత పరిస్థితులు ఏర్పడుతున్నాయని అందువల్ల విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,మొక్కలు మానవ జీవ కోటికి ప్రాణధారమని భూభాగములో జీవ కోటికి అత్యంత అవసరమైన వాటిలో మొక్కలు ప్రధానమైనవనీ ప్రతి ఒక్కరూ తమ వంతు భాధ్యతగా నాటిన మొక్కలను ఖచ్చితంగా రక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ వెంకటేశ్వర్లు, ఫారెస్ట్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



## బాధితుడికి రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు



**రామగిరి, జూలై 11 (ప్రజాజ్యోతి):** రామగిరి మండలం సుందిళ్ల గ్రామానికి చెందిన బోయిరి మహేష్‌కు వైద్య చికిత్స నిమిత్తం రూ. 2,50,000 విలువైన సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. మహేష్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో మంత్రి శ్రీధర్ బాబుని సహాయార్థం కోరగా, మంత్రి చొరవతో మంజూరైన ఈ 2.50లక్షల ఎల్ఓసీ చెక్కును హైదరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మహేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

## రాగంపేటలో శుక్రవారం సభ



**చొప్పదండి, జూలై 11 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం రాగంపేట-1 అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల మహిళలు శ్రద్ధ వహించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు, ఎంఈఓ మోహన్, సిడిపిఓ నర్సింగరాణి, సూపర్వైజర్ శశి కుమారి, ఐకెపి నర్మదా, డిఎంహెచ్వో రాజగోపాల్, గుమ్లాపూర్ మెడికల్ ఆఫీసర్ అరుణ, సి హెచ్ ఓ రవి నాయక్, సూపర్వైజర్ శోభ, అంగన్వాడి టీచర్ సరోజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**చొప్పదండి, జూలై 11(ప్రజాజ్యోతి):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా బిజెపి చొప్పదండి పట్టణశాఖ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ ఆధ్వర్యం లో స్థానిక తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శిచేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ జనహృదయ నేత సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు 20 వేల సైకిళ్లను అందించాలన్న గొప్ప ఆలోచనకు శ్రీకారం చుట్టిన ఘనత కేవలం బండి సంజయ్ గారికే దక్కిందని అన్నారు. సామాన్య కార్యకర్త నుండి ఆయన ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులుతట్టుకొని నేడు మంత్రిగా ఎదిగినా పేద ప్రజలకు ఏది అవసరమో తెలిసిన గొప్ప నాయకుడు అని అన్నారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కార్యకర్తలందరం కలిసి చొప్పదండి మున్సిపాలిటీలోని పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లను అందించి,అధికారులకు సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మేనేజర్ ప్రశాంత్, అంజయ్య, బిజేపీ నాయకులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేష్, రాజన్నల రాజు, గుండేటి శివశంకర్, సంగ నరేష్, జిట్ట కుమార్, గుర్రం సమర్ రెడ్డి, అనుకారి సాయికృష్ణ, కోటగిరి ప్రశాంత్, గంగు సంపత్, మెడిచెలిమి చంద్రయ్య, అర్జవెల్లి శ్రీనివాస్, సంతోష్ గుప్తా, సిరిపురం గంగారాం, సులువ సంతోష్, స్వర్గం కళ్యాణ్, జాగిరి రాజేందర్, బొడిగే ఆదిత్య, గడ్డం రమేష్, దూస రాజు, రంజిత్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన



**జమ్మికుంట, జూలై11( ప్రజాజ్యోతి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగివుండాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సూచించారు. ప్రతి ఒక్కరు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలన్నారు. టైర్ ల మధ్యలో, కొబ్బరి బొండాలలో, కూలర్ లలో నీరు నిల్వ ఉన్న చోట నీరును తొలగించి శుభ్రం చేసుకోవాలని అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు వృద్ధి చెంది, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉందన్నారు. మున్సిపల్ పరిధిలో అర్పిలు, సంఘ సభ్యులతో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడేఅనే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.ఈ విషయంపై అర్పిలు విధిగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం రైల్వే స్టేషన్ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదానందం, సి.ఎల్. అర్పి మంజుల, శానిటరీ జవాన్లు, అర్పిలు, పలువురు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాల పంపిణీ

**చొప్పదండి, జూలై 11(ప్రజా జ్యోతి):**



చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా విద్యార్థు లందరికీ బీజేపీ తాజా మాజీ ఎంపీటీసీ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. బత్తుల లక్ష్మీనారాయణ మాట్లా డుతూ అంచలంచెలు ఎదిగిన బండి సంజయ్ కుమార్ లాగా ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని ఏదో ఒక రంగంలో ముందుకెళ్లాలని కోరారు. సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల లందరికీ తన సొంత ఖర్చులతో సైకిలను పంపిణీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలపురి కార్తీక్, బద్దెనపల్లి రాజేందర్ ,కర్ర కాంతం ,గద్దతిర్మల్, అమని గంటి మహేష్, కోట శ్రీనివాస్, గడుగు కొమురయ్య, శ్రీనివాస్, శంకరయ్య, ఆనందం , చిర్ర వెంకటేష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి 75 వేల విరాళం

**కోనరావుపేట: జూలై.11(ప్రజా జ్యోతి)**
కొలనూరు గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన జలగం అరవిందరావు 75 వేల 500 రూపాయల విరాళం అందజేశారు గ్రామాభివృద్ధిలో భాగంగా తన వంతుగా గుడి నిర్మాణానికి విరాళం అందజేశారు విరాళం అందజేసిన అరవిందరావును ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు అభినందించారు.



# ప్రమాదాల నివారణకు ప్రణాళికాబద్ధ చర్యలు అవసరం

**- ఆర్జీ-3 ఏరియాలో జరిగిన భద్రతా సమీక్షలో డీఎంఎస్ కీలక సూచనలు**

**రామగిరి, జూలై 11 (ప్రజాజ్యోతి) :**
ప్రమాదాల నివారణకు ప్రణాళికాబద్ధ చర్యలు అవసరమని హైదరాబాద్ రీజియన్-2 డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) ఎన్. నాగేశ్వరరావు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్‌లోని సీఎస్పీడబ్ల్యూఓ క్లబ్ వద్ద 19వ ఏరియా స్థాయి త్రైపాక్షిక భద్రతా సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించబడింది. డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హైదరాబాద్ రీజియన్-2 డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) ఎన్. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులు ఎల్లప్పుడూ అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్. వెంకటరమణ గత సమావేశాల్లో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను ప్రజెంటేషన్ ద్వారా వివరించగా, గనుల్లో గతంలో జరిగిన ప్రమాదాల గణాంకాలను సమీక్షించారు. వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్లు తమ తనిఖీల్లో గుర్తించిన అంశాలను వెల్లడించగా, డీజీఎంఎస్ తరపున రాజ్ కుమార్ (ఎలక్ట్రికల్), కె. ప్రేమ్ కుమార్ (మైనింగ్), రాజీవ్ ఓం ప్రకాష్ వర్మ (ఎలక్ట్రికల్), దిలీప్ కుమార్ (మెకానికల్), అనికేత్ సింగ్ తదితరులు భద్రతకు సంబంధించిన పలు సూచనలు చేశారు. జీఎంలు నరేంద్ర సుధాకరరావు, కొలిపాక నాగేశ్వరరావులు అందిన సూచనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, రీజియన్ సేఫ్టీ జీఎం మధుసూధన్, రెస్క్యూ విభాగం జీఎం శ్రీనివాసరెడ్డి సంస్థను ప్రమాద రహితంగా తీర్చిదిద్దేందుకు




కృషి చేస్తున్నామని తెలిపారు. వర్క్ మన్ ఇన్స్పెక్టర్ల సూచనలు యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని, కాంట్రాక్టర్ల ఉద్యోగుల భద్రత పట్ల నిర్లక్ష్యం చేయరాదని, తాగునీరు వంటి కనీస సదుపాయాలపై దృష్టి పెట్టాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఇంజనీర్లు వై.వి. శేఖరబాబు, కె. యాదయ్య, బండి సత్యనారాయణ, ఎం. రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాటింగ్, సేఫ్టీ ఆఫీసర్ భాను ప్రసాద్ రావు వివిధ గనుల మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, అధికారులు, గుర్తింపు, ప్రతినిధ్య కార్మిక సంఘాల ప్రతినిధులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, సి.హెచ్. వెంకటరమణ, సేఫ్టీ అధికారులు, వెల్ఫేర్ ఆఫీసర్లు, కాంట్రాక్టర్ల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో అడ్రియాల గనికి జాతీయ భద్రతా పురస్కారం సాధించేందుకు భద్రతా ప్రమాణాలు మరింత మెరుగుపరచాలనే లక్ష్యాన్ని ప్రతిపాదించారు.

# 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

**ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్**

**కరీంనగర్ టౌన్,జులై 11 ,ప్రజాజ్యోతి:**
బిసి లకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల సంఘం జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం కరీంనగర్ టౌన్ గడియారం చౌరస్తా లో బిసిపిఎఫ్, బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో గోడ పత్రిక విడుదల కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఏస్తమని చెప్పడం బీసీ లను మోసం చేయడమే అన్నారు. నేడు 10వ తేదీన హైదరాబాద్ లో జరిగే క్యాబినెట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని, 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట తప్పి.. ఎన్నికలను జీ.ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక



తప్పదన్నారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో కూడా 42శాతం బీసీలకు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని బిసి సామాజిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈనెల 15 న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలతో బిసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. హైదరాబాద్ లో ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీల మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రణీల్ చందర్, సుర్వి యాదయ్య గౌడ్, దేవి రవీందర్, సుప్ప ప్రకాష్, తమ్మన్నగారి సంగన్న సిద్దగోని శ్రీనివాస్ వల్లూరి వీరేష్, నవీన్, సాగర్, రాజేష్, మేకల కనకయ్య పాల్గొన్నారు.

# విజన్ హై స్కూల్‌లో గోరింటాకు సంబరాలు

**కరీంనగర్ టౌన్,జులై 11 ,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ లోని విజన్ హై స్కూల్ లో గోరింటాకు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ ఆషాఢ మాసంలో ముఖ్యంగా రెండు పండుగలు జరుపుకుంటారని ఒకటి బోనాల పండుగ, రెండవది మహిళలు గోరింటాకు పెట్టుకోవడమని తెలిపారు,ఈ విధంగా ఆనవాయితీగా వస్తున్న మహిళల గోరింటాకు వేడుకలు ఈరోజు మన స్కూల్లో జరుపుకోవడం ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.ఈ వేడుకలలో పాల్గొన్న మహిళలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేయడం జరిగినదన్నారు, ఈ విధంగా వేడుకలు ఏర్పాటు చేయడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సందవేణి వెంకట్



ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి రావలసిన యూరియా వాటా ఇవ్వాల్సిందే

**అవసరమైతే ఉత్పత్తిని అడ్డుకుంటాం**

**ఆర్ఎఫ్ సిఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నరేష్**

**గోదావరిఖని , జులై 11 (ప్రజా జ్యోతి)**
తెలంగాణలో ఉన్న ఏకైక యూరియా సంస్థ ఆర్ఎఫ్సిఎల్ నుంచి రాష్ట్రానికి రావలసిన వాటా వాటా ఇవ్వాలని ఆర్ ఎఫ్ సి ఎల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అంబటి నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్ ఎఫ్ సి ఎల్ నుంచి ఉత్పత్తి అవుతున్న యూరియాలో 45శాతం రాష్ట్రానికి ఇవ్వాల్సి ఉండగా ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. 11.94 మెట్రిక్ టన్నుల యూరియాకు 4.68 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందని గుర్తు చేశారు. ఇక్కడ ఉత్పత్తి, ఈ ప్రాంతం కార్మికుల శ్రమ, వెలువడుతున్న కాలుష్యంతో ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నప్పటికీ దేశ రైతుల అవసరాల కోసం యూరియా ఉత్పత్తి అవుతుందని, రాష్ట్ర రైతుల అవసరాలను పక్కనపెట్టి బిజేపీ పాలిత రాష్ట్రాలకు తరలించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు సరికాదన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు జీతభత్యాలు, అలవెన్సులు ఇవ్వడం లేదని, దీంతో కాంట్రాక్టు కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. స్థానిక కార్మికులను కాదని 250 మంది బీహార్ కార్మికులతో పని పనిచేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. యాజమాన్యం స్పందించి సకాలంలో రాష్ట్ర రైతులకు రావలసిన వాటా యూరియాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉత్పత్తితో పాటు వ్యాగన్ల ద్వారా సరఫరా అవుతున్న యూరియాను అడ్డుకుంటామని నరేష్ హెచ్చరించారు. విలేకరుల ఈ సమావేశంలో కార్మికులు ఎండి అఫ్జల్, ఆడెపు రమేష్, బాగేటి సతీష్, ఆకుల అనిల్, రావుల సంపత్, మేకల శ్రీనివాస్, ముచ్చర్ల సతీష్, సాగర్, లచ్చన్న కరుణాకర్, కృష్ణ నాయక్, పాల్గొన్నారు.




# కేంద్ర హోం శాఖ మంత్రి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**వీణవంక జులై 11:(ప్రజాజ్యోతి)**
భారతీయ జనతా పార్టీ వీణవంక అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల కేంద్రం లో బస్టాండ్ చౌరస్తాలో వద్ద కేకులు కటింగ్ చేసి స్వీట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ ఎల్లవేళలా ఆయురారోగ్యంతో ప్రజాసేవలో ఎప్పటికి ఉండాలని భారతీయ జనతా పార్టీ వీణవంక శాఖ తరపున కోరుకుంటున్నాము. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా నుంచి ఏబీవీపీ లీడర్ గా ఎదిగి ఒక బ్యాంకు డైరెక్టర్గా రాజకీయ జీవితం ప్రారంభించి మెంబర్ ఆఫ్ పార్లమెంటరీగా కేంద్ర మంత్రిగా ప్రజల కు సేవలు అందిస్తున్న పేద విద్యార్థులకు సైకిల్స్ మోడీ కిట్టు ఓ వినూత్న ఆలోచనతో ఆయనే పుట్టినరోజు కానుకగా చేయడం కరీంనగర్ పార్లమెంటు పేద ప్రజలకు సంతోషకరమైన విషయముగా పేద ప్రజలు భావిస్తున్నారు. ఇలాంటి నాయకుడు కరీంనగర్ పార్లమెంట్ లో ఉండడం పేద ప్రజలు ఆనందానికి హద్దులు లేవు ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు, అది రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్ యాదవ్, లింగారెడ్డి, పెద్ది మల్లారెడ్డి, ఉడుత కుమార్, రవీందర్, దసరాపు రాజు, అశోక్, రాకేష్, దామోదర్, ఓదెలు, స్వామి, వీరాస్వామి, తిరుపతి రెడ్డి, నాగరాజు, రవీందర్ రెడ్డి, రాజయ్య, అరవింద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పల్లెల్లో ఏరులై పారుతున్న మద్యం

**- పట్టించుకోని అబ్కారీ శాఖ అధికారులు - సిపిఐ పార్టీ మండల కార్యదర్శి లంకదాసరి కళ్యాణ్**

**ప్రజా జ్యోతి జులై 11 సైదాపూర్**
మండలంలోని గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్న పట్టించుకోకుండా అబ్కారీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి లంకదారి కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఒకటి నుంచి 12 వరకు బెల్ట్ షాపులు నిర్వహిస్తూ వైన్ షాపులలో అడ్వాన్సులు పెట్టి అధిక ధరలకు పల్లెల్లో మద్యం విక్రయిస్తున్న పట్టించుకోకుండా బెల్ట్ షాపులకి వత్తాసు పలుకుతున్న ఎక్సైజ్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విధంగా గ్రామాల్లో మద్యం షాపులు ఉండడం ద్వారా యువత సామాన్య కుటుంబాలు మద్యానికి బానిసలై మద్యలోనే వారి జీవితాన్ని అంతం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువత చదువుకునే వ్యక్తులు తాగుబోతులుగా మారుతున్నారని ఈ విధంగా జరగడం ద్వారా పలు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన అన్నారు మండలంలోని వైన్ షాపులో యజమాన్యాలు ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుని గ్రామాల్లోకి స్టిక్కర్లు వేసి సిండికేట్గా మారి బెల్ట్ షాపులకు మద్యం తరలించి గ్రామాల్లో




అధిక ధరలకు అమ్మకాలు జరిపి వైన్ షాపుల యాజమాన్యాలు అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు బెల్ట్ షాపుల్లో స్టిక్కర్ లేకుండా అమ్ముతున్న వ్యక్తులను వైన్స్ యజమానులు పోలీసులకు పట్టిస్తూ స్టిక్కర్లు ఉన్న మద్యాన్ని అమ్ముకోవాలని వారు నియమించుకున్న వ్యక్తులతో గ్రామాల్లోని బెల్ట్ షాపులను సూపర్వైజింగ్ చేపిస్తూ అక్రమమద్యం దందా చేస్తున్నారని ఆయన అన్నారు మండలంలో గొలుసు మద్యం షాపులకు అబ్కారి శాఖ అండదండలు ఉన్నట్టు ప్రజలు విశ్వసనీయంగా చర్చించుకుంటున్నారని తక్షణమే మండలంలోని బెల్ట్ షాపులను నియంత్రించకుంటే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ అనుబంధ ప్రజా సంఘాలను మహిళా సమాఖ్య, యువజన సమాఖ్య సంఘాలను కలుపుకొని ప్రత్యక్ష దాడులకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు.

## మహిళల స్వయం సమృద్ధికై
# ఉచిత కుట్టుమిషన్ శిక్షణ

**రామగిరి, జులై 11 (ప్రజాజ్యోతి) :**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని మారుతీనగర్‌లో ఆర్ఎస్కె ఆపన్నహస్తం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో 9వ ఉచిత కుట్టుమిషన్ శిక్షణా బ్యాచ్ ప్రారంభమైంది. రేండ్ల శారద – కుమారస్వామి దంపతుల నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో పాల్గొన్న మహిళలకు కటింగ్ పనులకు అవసరమైన కిట్‌లో భాగంగా కత్తెర, టేప్, చాక్స్‌లను కూడా శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేండ్ల శారద మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించేందుకు ఈ శిక్షణ ఉపయుక్తమవుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని కోర్సులను ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రతి మహిళ ఆదాయం సంపాదించే దిశగా తన వంతు సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. శిక్షణ పొందుతున్న మహిళలు రేండ్ల శారద – కుమారస్వామి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీ కవిత చేసినా డిమాండ్‌కు తలొగ్గిన రేవంత్ రెడ్డి సర్కార్

**తెలంగాణ జాగృతి యూపీఎఫ్ సాధించిన మరో విజయం**

**శుక్రవారం హైదరాబాద్ లో కవితక్క ను కలిసి శుభాకాంక్షలు చెప్పిన గుంజపడుగు హరిప్రసాద్**

**కరీంనగర్ బ్యూరో, జులై 11, (ప్రజాజ్యోతి)**



బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని యునైటెడ్ పూలే ఫ్రంట్, జాగృతి అధ్వర్యంలో సంవత్సర కాలంగా కవితక్క నాయకత్వం పోరాటం నిరంతర పోరాట ఫలితమే ఈరోజు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ బిసి రిజర్వేషన్ మీద ఆర్డినెన్స్ తీసుకురావడం ముమ్మాటికి ఇది బడుగు బలహీన వర్గాల విజయంగా తెలంగాణ కుల సంఘాల నాయకులు బడుగు బలహీన వర్గాల ప్రజలు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో పొందుపరిచిన నలబై రెండు శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాలయాపన చేయడంతో కవితక్క గత సంవత్సర కాలంగా నిరంతరం బీసీల పక్షాన బడుగు బలహీన వర్గాల పక్షాన 42 శాతం రిజర్వేషన్ అమల చేయాలనే ఏకైక లక్ష్యంగా అందరినీ కలుపుకుని ఉద్యమం చేయడం ద్వారానే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం కోసం ఆర్డినెన్స్ తేవడం అంటే ఈ రాష్ట్రంలో బిసిల శకం ప్రారంభం అయిందని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. వారి వెంట యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు గొట్టం మహేష్, పొన్నం అనిల్ గౌడ్, భారతం అఖిల్, చరణ్, తదితరులు ఉన్నారు.

## గీతా విద్యాలయంలో బోనాల పండుగ

**చొప్పదండి, జులై 11(ప్రజా జ్యోతి):**
చొప్పదండిలోని గీత విద్యాలయంలో శుక్రవారం బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు పోతురాజులు పెద్దపులుల వేషధారణతో ఆకట్టుకున్నారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాలతో ఊరేగింపుగా స్థానిక పోచమ్మ గుడి దగ్గరికి వెళ్లి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్ ఆనంద రెడ్డి , డైరెక్టర్ లింగారావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా కేంద్రమంత్రి పుట్టినరోజు వేడుకలు



**కోనరావుపేట:జూలై.11(ప్రజాజ్యోతి)**
మండల కేంద్రంలో హిందూ టైగర్ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూమ్ శాఖ సహాయక మంత్రి భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ 53 వ పుట్టినరోజు వేడుకలు బిజెపి మండల అధ్యక్షులు మిర్యాలకార్ బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పుట్టినరోజు సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మల్కాపేట గ్రామంలోని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు అలాగే రామాలయంలో పూజలు నిర్వహించి, కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం, ప్రధాన కార్యదర్శి. బైరగొనీ సురేష్ గౌడ్ ఉపాధ్యక్షులు. ఎడ్ల సుధాకర్, ఎల్లా రాంరెడ్డి, చీకటి మధు, చింతల పరశురాములు, కార్యదర్శులు: పాలకుర్తి శ్రీనివాస్, తొట్ల అరుణ, కోశాధికారి. వేల్పుల తిరుపతి, సోషల్ మీడియా మండల కన్వీనర్: ఎక్కాలదేవి జలందర్, మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ, పురుషోత్తం రావు, మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్, జింక వెంకటి ,జవ్వాజి తిరుపతి, బొల్లారం తిరుపతి, మాజీ ఎంపీటీసీ రేణుక మాజీ ఉప సర్పంచ్ ఒరగంటి శంకర్, గొట్టే మహేశ్వరి, తీగల జయశ్రీ ,మరియు దుర్గం తిరుపతి , ముష్కెం శ్రీనివాస్, పొన్నం మహేష్ , బెంద్రం శ్రీనివాస్ రెడ్డి , కదర్ల వికాస్, మల్లబోయిని విజయ్, అభి, వేల్పుల మహిపాల్,విశ్వేషం, ఆకుల నాగరాజు, శంకర్ ,వెలిశాల శంకర్,తల్లపెల్లి విజయ్,పూజం కార్తీక్, చీకటి శ్రీనివాస్ బీజేపీ సీనియర్ నాయకులు ఉన్నారు.

### మత సమానత్వానికి ప్రతిరూపంగా

## జామా మజీద్ పునరుద్ధరణ

- ప్రతి ప్రార్థనా మందిరం మనశాంతికి మార్గం
- పండుగలను కలిసి జరుపుకునే సంస్కృతి మనదే
- జామా మజీద్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మధూకర్



**రామగిరి, జూలై 11 (ప్రజాజ్యోతి) :**
"హిందువులు, ముస్లింలు వేర్వేరని భావన ఉండకూడదు. మనమంతా ఒకటే" అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రామగిరి మండలం సెంటెనరీ కాలనీలో ఏంటీఎన్ బ్రిక్స్ అధినేత ఏండీ.జాఫర్ స్వఖర్చులతో పునరుద్ధరించిన జామా మజీద్ నీ శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పుట్ట.మధూకర్ మాట్లాడుతూ ప్రార్థనా మందిరాలు మనశాంతికి మార్గదర్శకాలనీ, అలాంటి మజీద్‌ను జాఫర్ మక్కాను తలపించే స్థాయిలో పునర్నిర్మించటం అభినందనీయామన్నారు. చిన్న చిన్న వసతుల్లేక దేవుని తలచుకునే ప్రదేశాలే కాని, ఇక్కడ దేవుని అనుగ్రహం స్పష్టంగా అనిపించే వాతావరణం ఏర్పడిందని ప్రశంసించారు. జాఫర్ అంటేనే ప్రత్యేకతకు నిదర్శనమని పేర్కొంటూ, తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ నినాదమైన గంగా-జమున తహజీబ్‌ను గుర్తు చేశారు. తెలంగాణలో అన్ని మతాల ప్రజలు పండుగలను కలిసి జరుపుకునే సంస్కృతి ఉందన్న ఆయన ఇదే నిజమైన తెలంగాణతనం అని అన్నారు. ఈ మట్టిలో పుట్టిన ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలి. నేను మతాలకు, కులాలకు అతీతంగా ఎదిగాను. అందరూ సమానమేనన్న దృష్టితో సేవ చేస్తున్నానని పుట్ట.మధూకర్ స్పష్టం చేశారు.

# లోటస్ పాండ్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు**
**ప్రత్యేక ఆకర్షణగా పోతురాజుల వేషాలు**
**సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ**
**పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు**





**జమ్మికుంట, జూలై11( ప్రజాజ్యోతి ):**
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగ జరుపుకుంటారని ఈ పండుగకు చాలా విశిష్టత ఉన్నదని లోటస్ పాండ్ పాఠశాల కరస్పాండెంట్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు అన్నారు. జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాల లో ఆషాడ మాసం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించిన బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీనవదుర్గ చిత్రపటానికి పూలమాల వేసి ఉత్సవాలను ప్రారంభించారు. ప్రత్యేక మట్టి కుండలో వండిన బోనాన్ని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ అత్యంత ప్రీతికరమైనదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో తరాల నుండి అవలంబిస్తున్న ఈ ఘనమైనటువంటి సాంప్రదాయం ఎటువంటి లోటు పాటు లేకుండా కొనసాగించడం చాలా శుభపరిణామం అని పేర్కొన్నారు.బోనాల ఉత్సవాలు కేవలం పల్లెల్లోనే కాకుండా నేటి కాలంలో ప్రపంచవ్యాప్తంగా దేశ విదేశాల్లో సైతం బోనాల పండుగను ఉత్సాహంగా నిర్వహిస్తూ అమ్మవారికి బోనాలను సమర్పించి ఆప్యాయతలను చూపిస్తున్నారని అన్నారు. బోనాల పండుగ ఉత్సవాలు వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని అదే సంప్రదాయాన్ని నేటి తరం కొనసాగించడం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకతని సంపత్ రావు అన్నారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి బోనాల పాటలపై నృత్యాలు అందరినీ ఆకర్షింపచేశాయి. విద్యార్థులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణం సృష్టించారు. ప్రత్యేకంగా పోతురాజుల వేషధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరిచాయి. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**కోటి రూపాయల నిధులతో సిసి రోడ్ల నిర్మాణాలు**
**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి సంపక్తి భోజనం చేసిన..**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**సుల్తానాబాద్ జులై 11 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కదంబాపూర్, తొగర్రాయి గ్రామాలలో కోటి 5 లక్షల రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీలా నిర్మాణాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేపట్టారు. తొగర్రాయి గ్రామంలో సమ్మక్క సారలమ్మ గద్దెల నిర్మాణానికి ప్రహరీ, ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ కదంబ పూర్ లో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభించారు. అనంతరం కదంబాపూర్ మరియు తొగర్రాయి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, పేదలకు ఇల్లు, రేషన్ కార్డులు అందించి మహిళలను మహారాణులు గా మార్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రెండు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల రేషన్ కార్డుల మంజూరి పత్రాలను అందించారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500 ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి 10 సంక్షేమ కార్యక్రమాలను ఇప్పటివరకు నెరవేర్చమని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం గ్రామాలలో మానేరు పరివాగ ప్రాంతం నుండి ఇసుక, మట్టిని అమ్ముకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం మానేరు పరివాహక ప్రాంతం నుండి ఇసుకను లారీల ద్వారా విక్రయించకుండా కేవలం గ్రామాలలో ట్రాక్టర్ ద్వారా నియోజకవర్గంలో ఉదయం 6 గంటల నుండి సాయంకాలం 6 గంటల వరకు సరఫరా చేసే విధంగా సౌకర్యాన్ని కల్పించామని ప్రజలకు విడతల వారీగా ఇచ్చిన హామీలన్నీ అమలు పరుస్తామని ఎంతమంది ఇందిరమ్మ గృహాలు నిర్మించుకుంటే అంతమందికి అందించేందుకు కృషి చేస్తామని రైతులకు ఎలాంటి కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేస్తున్నామని రైతు బీమా రైతు భరోసాను అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు తాను తమ నాయకులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ఏ సమయంలోనైనా ప్రజల కోసమే సేవ చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గర్రెపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని రాబోవు రోజులో ప్రతి మహిళకు సంవత్సరానికి రెండు చీరలు అందించేందుకు కృషి చేస్తున్నామని గతంలో మహిళ గ్రూపులకు కొనసాగించిన పావలా వడ్డీ రుణాలు గ్రూపు సభ్యులలో మరణించిన వారికి బీమా సౌకర్యాలను తిరిగి కల్పిస్తున్నామని ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరమునర కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. త్వరలో మహిళలతో పెద్దపల్లి హెడ్ కోటర్ లో మంత్రి సీతక్కతో మహిళలకు సంబంధించిన వివిధ అంశాలపై సమావేశాన్ని ఏర్పాటు కు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్,, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పార్టీ శ్రేణులు సాయిరి మహేందర్, దన్ నాయక్ దామోదర్ రావు,, సుల్తానాబాద్ మున్సిపల్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, కల్లేపల్లి జానీ, ధన నాయక్ శ్రీనివాసరావు, పన్నాల రాములు, అమీరి శెట్టి రాజలింగం, సంతోష్ రావు, ఉస్తేం గణేష్, మండల రమేష్ అన్నమనేని కొండలరావు వర్ధినేని సాగర్ రావు కళ్లెపెల్లి శంకర్ సంపత్, ముద్దసాని సురేష్ రెడ్డి, మూల సత్యం గౌడ్, గోస్కుల సదయ్య, కొమురయ్య, ఏ ఈ సచిన్, గద్దం అనిల్, పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం.. డా. అమరేందర్రావు

**ముత్తారం జూలై ,11 (ప్రజా జ్యోతి)**
ప్రపంచ జనాభా దినోత్సవం ప్రతి ఏటా జూలై 11 వ తేదీన నిర్వహిస్తున్నా సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అమరేందర్రావు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా సమస్యల ఆవశ్యకత, ప్రాముఖ్యతపై దృష్టిని కేంద్రీకరించడానికి ప్రయత్నిస్తుందనీ ఇది 1989లో ఐక్యరాజ్యసమితి. అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా దీన్ని నిర్వహించడం జరుగుతుందని అమరేందర్ రావు తెలిపారు. దీని యొక్క ప్రాముఖ్యత విధులు ప్రపంచ జనాభా కోట్లకు చేరుకున్నప్పుడు, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, కుటుంబ నియంత్రణ ప్రయోజనాలు, లింగ సమానత్వం, పేదరికం, తల్లి ఆరోగ్యం, మానవ హక్కులు మొదలైన జనాభా సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ దినోత్సవం ప్రారంభమైంది అన్నారు మానవ జనాభా పర్యావరణ




వ్యవస్థ యొక్క మోసే సామర్థ్యాన్ని మించి పెరిగే స్థితి అధిక జనాభా ఉన్న వాతావరణంలో, రవాణా, నీరు, ఆశ్రయం, ఆహారం లేదా సామాజిక సౌకర్యాలు వంటి మనుగడకు మించిన భారమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రేసీమని రమాదేవి, రవళి, అనిల్, జగదీష్ ప్రవంతి, సంధ్య, స్వప్న, పాల్గొన్నారు.

## నేరాల నియాత్రణకు గ్రామాల్లో

# విజిబుల్ పోలిసింగ్ పై దృష్టి సారించాలి

**ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలి**

**యువతకు మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై, సైబర్ నేరలపై చైతన్యాన్ని తీసుకురావాలి**

**వార్షిక తనిఖీల్లో భాగంగా కొనరావుపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**కొనరావుపేట పోలీస్ స్టేషన్ అధికారుల,సిబ్బంది పని తీరు భేష్**









**కొనరావు పేటబీజూలై.11(ప్రజాజ్యోతి)**
ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలని,నేరాల నియాత్రణయే లక్ష్యంగా గ్రామాల్లో విజిబుల్ పోలిసింగ్ పై దృష్టి సారిస్తు గ్రామాలను తరచు పర్యటిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్ఠం చేయాలని ఎస్పీ మహేష్ బి గీతే అన్నారు. పెండింగ్లో ఉన్న కేసులు,కోర్టు కేసులు,పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు,శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకొని పెండింగ్లో ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5 ఎస్ అమలు చేసిన తీరు,విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క డ్యూటీలు వారికి ఉన్న సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు ,రికార్డ్ రూమ్,రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా తరచు గ్రామాలు పర్యటిస్తూ ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నతాధికారులు తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్ఠం చేయాలన్నారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది,అధికారులు పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలోని చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని,రౌడి షీటర్స్,హిస్టరీ షీటర్స్,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా కఠినతరం చేస్తూ తరచు తనిఖీ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు యువతకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా కఠినతరం చేస్తునే వాటి వలన కలుగు అనర్థాలపై, సైబర్ నేరల నియంత్రణ పై చైతన్య పరచాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. మల్కపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలసి మొక్కలు నాటరు పోలీస్ అధికారులు సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టు ప్రారంభించి వారితో కలసి వాలీబాల్ ఆడరు ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ ప్రశాంత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జన్మదిన వేడుకలు

**ఇల్లందకుంట,జూలై11( ప్రజాజ్యోతి):**
ఇల్లందకుంట మండల కేంద్రంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి జన్మదిన వేడుకలు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడం రజత – శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సత్య ప్రసన్న రెడ్డి కొరకు ప్రత్యేక అర్చన, పూజ కార్యక్రమం నిర్వహించి, కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోడం రజిత మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి గతం లో ఎంపీటీసీగా, తాజా



మాజీ సర్పంచ్ గా సేవలందించారని, రానున్న కాలంలో వారు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ప్రజా సేవలో ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరీంనగర్ వెంకటేశ్వరస్వామి

# ఆలయాన్ని వెంటనే నిర్మించండి

**ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించండి**

**టీటీడీ బోర్డు ఛైర్మన్ నాయుడును కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**సానుకూలంగా స్పందించిన టీటీడీ ఛైర్మన్**

**అతి త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ**



**కరీంనగర్ బ్యూరో,జూలై 11, (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ లో టీటీడీ ఆధ్వర్యంలో భూమిపూజ చేసిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్.నాయుడుని కోరారు. కొద్దిసేపటి క్రితం బండి సంజయ్ తిరుమలలో టీటీడీ ఛైర్మన్ నాయుడును కలిశారు. గతంలోనూ బండి సంజయ్ టీటీడీ ఛైర్మన్ ను కలిసి ఈ అంశాన్ని ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మళ్లీ కరీంనగర్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన నిర్మాణ అంశాన్ని లేవనెత్తారు. భూమిపూజకే పరిమితమయ్యారని, ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని వివరించారు. కరీంనగర్ లో శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం కోసం లక్షలాది మంది భక్తులు ఎదురు చూస్తున్నారని, వారి ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. దీంతోపాటు హుజూరాబాద్ నియోజకవర్గంలోని పురాతన ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాల చరిత్రను బండి సంజయ్ వివరించారు. నిధుల్లేక ఈ చారిత్రక ఆలయాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీటీడీ ఆధ్వర్యంలో ఆయా ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి సమగ్ర అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. తక్షణమే టీటీడీ తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన టీటీడీ ఛైర్మన్ నాయుడు అతి త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గ సమావేశం

**కోనరావుపేట:జూలై.11(ప్రజా జ్యోతి)**



మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలని కార్యవర్గ సమావేశం లో తెలియజేశారు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సలహాలు సూచనలు తీసుకొని పార్టీని బలోపేతనం చేయడానికి కృషి చేయాలని కోరారు ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టె రామచంద్రం, ప్రధాన కార్యదర్శి.బైరగోని సురేష్ గౌడ్ ఉపాధ్యక్షులు.ఎడ్ల సుధాకర్, ఎల్లా రాంరెడ్డి, చీకటి మధు, చింతల పరశురాములు, కార్యదర్శులు. పాలకుర్తి శ్రీనివాస్, తొట్ల అరుణ, కోశాధికారి.వేల్పుల తిరుపతి, సోషల్ మీడియా మండల కన్వీనర్.ఎక్కాలదేవి జలందర్, మాజీ జెడ్పీటీసి పల్లం అన్నపూర్ణ, పురుషోత్తం రావు, మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్, జింక వెంకటి ,జవ్వాజి తిరుపతి, బొల్లారం తిరుపతి, మాజీ ఎంపీటీసీ రేణుక మాజీ ఉప సర్పంచ్ ఒగరంటి శంకర్, గొట్టె మహేశ్వరి, తీగల జయశ్రీ దుర్గం తిరుపతి , ముష్కెం శ్రీనివాస్, పొన్నం మహేష్ , బెంద్రం శ్రీనివాస్ రెడ్డి , కదర్ల వికాస్, మల్లబోయిని విజయ్, అభి, వేల్పుల మహిపాల్,విశ్వేషం, ఆకుల నాగరాజు, శంకర్ ,వెలిశాల శంకర్,తల్లపెల్లి విజయ్,పూజం కార్తీక్, చీకటి శ్రీనివాస్ బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బీసీ బిల్లు రిజర్వేషన్ క్యాబినెట్‌లో ఆమోదం పొందడం చారిత్రాత్మకం..ప్రణవ్

**ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు.**

**హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రి,మంత్రులకు కృతజ్ఞతలు.**

**హుజూరాబాద్ రూరల్, జూలై 11(ప్రజాజ్యోతి):**



గురువారం జరిగిన తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో బీసీ బిల్లుకు 42 శాతం మద్దతుగా తీర్మానం చేయడాన్ని స్వాగతించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని,ఎన్నికల ముందు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం అమలు చేస్తుందని,బీసీ అభివృద్ధికి,వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని అన్నారు. ఈ బిల్లుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గానికి,ముక్యంగా బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీహరి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిర్ణయాల్లో రాజకీయ,విద్య,ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందుకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ నుండి కేంద్రమంత్రిగా ఎదిగిన మహా నాయకుడు బండి సంజయ్

**కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెం జనార్దన్ రెడ్డి**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 11**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్రమంత్రిగా ఎదిగిన మహా నాయకుడు బండి సంజయ్ అని కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెం జనార్దన్ రెడ్డి కొనియాడారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా శుక్రవారం రోజున నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముల్కోజు వెంకటేశ్వర్లు కాల్వ రాధాకృష్ణారెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వన మహొత్సవం లో భాగంగా మొక్కలు నాటిన మార్కెట్ కమిటీ చైర్మన్ జిల్లా ఫారెస్ట్ అధికారి

**కోనరావుపేట:జూలై.11(ప్రజా జ్యోతి)**



మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో జిల్లా ఫారెస్ట్ అధికారి మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య మొక్కలు నాటారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకునే బాధ్యత మనందరిలో ఉండాలని చెట్లే మన జీవనాధారం అని అందుకు మన మందరం చెట్లను పెంచి కాలు ష్యాన్ని నివారించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్ ఉపాధ్యా యులు ఫారెస్ట్ అధికారులు నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు..

# ఫామ్ హౌస్ పాలన వద్దని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు గెలిపించుకున్నారు

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల జులై 11 ప్రజాజ్యోతి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఫాంహౌస్ నుండి దుర్మార్గపు ప్రజా కంటక పరిపాలన సాగించిన కెసిఆర్ ను గద్దె దించి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈరోజు విలేకరుల తో మాట్లాడుతు ఉచిత పథకాలను చూసి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారని టిఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెసిన వ్యాఖ్యలను ఖండించారు.ప్రజాస్వామ్యం లో పాలకులను ప్రజలే నిర్ణయిస్తారని ఆ విధంగా గద్దెనెక్కిన కేసీఆర్ ప్రజా కంటక పరిపాలన చేశాడని ప్రజలు గత శాసనసభ ఎన్నికల్లో దుర్మార్గపు పాలన సాగిస్తున్న కేసీఆర్ ను గద్దె దించి కాంగ్రెస్ పార్టీ విధానాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ పట్ల సంపూర్ణ విశ్వాసంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అలాంటి ప్రజలను మత్తుమందు చల్లుతే కాంగ్రెస్ పార్టీని గెలిపించారని మాజీ ఐపీఎస్ అధికారి అయిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనడం ప్రజలను అవమానించడమె అని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులకు 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని ఒక రాష్ట్ర ప్రభుత్వం స్వంతంగా ఇంత పెద్ద మొత్తంలో రుణమాఫీ చేయడం భారతదేశ చరిత్రలోనే ఇప్పటికి జరగలేదని అన్నారు టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఏ ఒక్క రైతుకు కూడా లక్ష రూపాయలు ఏకకాలంలో మాఫీ చేయలేదని ఈ విషయం ప్రవీణ్ కుమార్ కు తెలియదా అని అన్నారు ఎన్నికలకు ముందు ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్ మూడు ఎకరాలు కాదు కదా మూడు సెంట్ల భూమి కూడా ఇవ్వలేదని అలాగే దళిత బంధు పథకం పేరు చెప్పి ఓట్లు దండుకొని దళితుల్ని మోసం చేశాడని ఈ విషయం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు తెలియదా అని అన్నారుకాలేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి లక్ష కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్రం వచ్చిన కాలం నుండి నేటి వరకు నిర్మించిన ఏ ఒక్క ప్రాజెక్టు కూడా కొట్టుకుపోలేదని కానీ కెసిఆర్ ఒకే ఒక్క ప్రాజెక్టు కట్టడని ఆ ప్రాజెక్టు పూర్తిగా నిరుపయోగంగా మారిందని ఇది ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు కనపడడం లేదా అని జువ్వాడి కృష్ణారావు ప్రశ్నించారు దేశానికి స్వాతంత్రం వచ్చిన సమయం నుండి కాంగ్రెస్ పార్టీ పరిపాలన సాగిస్తే కేవలం 69 వేల కోట్ల రూపాయల అప్పు చేస్తే ఒక్క కేసీఆర్ కుటుంబం రాష్ట్రంలో అధికారం చేపట్టి మిగులు బడ్జెట్ తో ఉండి సంపన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణను 8 లక్షల కోట్ల రూపాయల అప్పులు తెలంగాణ ప్రజలపై పెట్టి దివాలా తీయించిన ఘనత కేసీఆర్ ది అని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈ 8 లక్షల కోట్ల రూపాయల అప్పు భారాన్ని ఎవరు భరిస్తారు కెసిఆర్ కల్వకుంట్ల కుటుంబ భరిస్తుందా అని నిలదీశారు నెల వడ్డీ రూపంలోనే 6000 కోట్ల రూపాయలు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన దౌర్భాగ్యస్థితి కల్పించింది కల్వకుంట్ల కుటుంబం కాదా అనిఅన్నారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చిందని కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పది సంవత్సరాల కాలంలో పది రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చాక ఈరోజు అర్హులందరికీ కూడా రేషన్ కార్డు పంపిణీ చేస్తున్నామని అన్నారు యావత్ భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రేషన్ కార్డు పై సన్నబియ్యం అందజేసి సంపన్నులతో సమానంగా బీదలు కూడా భోజనం చేయాలనే సదుద్దేశంతో ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా సన్నబియ్యం పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని అన్నారు ఆనాడు కెసిఆర్ అధికారంలో ఉన్న కాలంలో అప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి రెండు నెలలకు ఒకసారి విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి ఉండగా కెసిఆర్ అధికారంలోకి వచ్చి ప్రతి నెల విద్యుత్ బిల్లులు ముక్కుపిండి పేద ప్రజల దగ్గర వసూలు చేసింది వాస్తవం కాదా అని అన్నారు రాష్ట్రంలో కరువు తాండవిస్తున్న సమయంలో వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు అందజేసినది గత కాంగ్రెస్ పార్టీఅని నేడు ప్రతి ఇంటికి గృహ లక్ష్మీ పథకం కింద రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందజేస్తున్నది ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి కనబడడం లేదా అని జువ్వాడి కృష్ణారావు నిలదీశారు గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరి అని రైతులను భయభ్రాంతులకు గురి చేసింది వాస్తవం కాదా వరి పండిస్తే బోనస్ ఇస్తానని చెప్పి పంట కూడా కొనుగోలు చేయకుండా రైతులను కన్నీటికి గురి చేసింది కేసీఆర్ కాదా అని నిలదీశారు నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సన్నధాన్యం పండిస్తే క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నేడు ప్రతి క్వింటాలకు 500 రూపాయలు రైతుల ఖాతాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వేస్తున్నదని తెలియజేశారు ఎన్నికల సమయంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలో భాగంగా వీటన్నింటినీ చేసుకొస్తుందని అదేవిధంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు మహిళలను సొంతదారులుగా మార్చే పథకాన్ని తీసుకొచ్చి మహిళ సంఘాలకు బస్సులను అందజేసే బృహత్తర కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందని కృష్ణారావు అన్నారు మెట్టుపల్లి ఖాదీ బోర్డు దేశంలోనే అత్యున్నత కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఖాదీ బోర్డు అధ్యక్షుడు అయ్యాక ఖాదీ బోర్డును అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా తయారు చేశాడని కిసాన్ నగర్ పూడూర్ తదితర ప్రాంతాల్లో ఉన్న ఖాదీ స్థిరాస్తుల్ని కమిషన్లు దండుకుని కారు చౌకగా అమ్ముకున్న విషయం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి తెలియదా అని ప్రశ్నించారు కల్వకుంట్ల కుటుంబాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇంతలా ఎందుకు వెనుకేసుకొస్తున్నారుఅనే విషయం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు మల్లాపూర్ మండలంలో పర్యటించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇదే మండలంలోని ముత్యంపేట నిజాం చక్కెర ఫ్యాక్టరీ గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభిస్తే టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం మూసి వేయించిందని ఫ్యాక్టరీ కనుక తెరవకపోతే ఫ్యాక్టరీ గేట్ కి ఉరి వేసుకుంటాను అని ప్రకటించి ఎమ్మెల్యేగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ను పక్కనే కూర్చోబెట్టుకొన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ విషయంలో ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో గురుకుల పాఠశాలల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురయ్యారని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తొలి నెలలో పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఇరువురు బాలురు మరణించగా హుటాహుటిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గురుకుల పాఠశాలను సందర్శించి మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించారని అలాగే గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన నిధుల కంటే 40% నిధులను ఆదికంగా కేటాయించి మెనూ పూర్తిగా మార్చి నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు అందిస్తున్నదని కృష్ణారావు అన్నారు గత శాసనసభ ఎన్నికల సమయంలో కామారెడ్డి లో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ప్రతిపాదించిన రాహుల్ గాంధీకి అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే కు నిన్న జరిగిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి అనంతరం ఎన్నికల నిర్వహిస్తామని మంత్రివర్గం తీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోరుట్ల నియోజకవర్గ ప్రజల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## పెండింగ్ బిల్లులనుమంజూరు చేయాలి

**-తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రావు**



**జగిత్యాల ,జులై11,ప్రజాజ్యోతి:** ఉపాధ్యాయులకు సంబంధించి ఏడాదిగా పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్ పల్లి ప్రసాద్ రావు, నాయకులు డిమాండ్ చేశారు. జగిత్యాల మండలంలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయులను కలుస్తూ తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా ప్రధానకార్యదర్శి బోయినపల్లి ప్రసాద్ రావు మాట్లాడుతూ మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆరోగ్య భద్రత కార్డులు అందించాలని కోరారు. తపస్ నాయకులు మాట్లాడుతూ జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, రిటైర్మెంట్ బెనిఫిట్లతో పాటు పెండింగ్ లో ఉన్న బిల్లులను, నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం జరుగనున్న పదోన్నతుల ప్రక్రియ లోపీఎస్ హెచ్ఎం ప్రమోషన్లలో బీఈడీ, డీఈడీలలో కామన్ సీనియార్టీ ఆధారంగా ప్రమోషన్లు ఇవ్వాలని ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు కొలుముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రమేష్,దేవరకొండ శ్రీనివాస్ గుండు రామకృష్ణ, జంగిలి గంగాధర్, మండలం ప్రధాన కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొలాస ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు



**జగిత్యాల రూరల్,జులై11,ప్రజాజ్యోతి:**జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామం లోని లలితామాత ఆలయంలో 2025 జులై11 శుక్రవారం రోజున అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.శ్రీ లలితామాత ఆలయంలో ఎక్కడ లేని విధంగా 108 శ్రీ చక్రాలు ప్రతిష్టించగా ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినిలు లలితసహస్ర నామ పారాయణం చేసి శ్రీ చక్రాలకు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప ను భక్తులు వనజ తదితరులు సన్మానించారు.

## బెజ్జంకి శ్రీ సత్యసాయి గురుకుల పాఠశాల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**జగిత్యాల టౌన్, జులై11,ప్రజాజ్యోతి:**జగిత్యాల పట్టణంలోని శ్రీ సత్యసాయి మందిరంలో శుక్రవారం రోజున బెజ్జంకి శ్రీ సత్య సాయి గురుకుల విద్యానికేతన్ స్కూల్ నుండి కరస్పాండెంట్ శ్రీ వెంకటేశ్వర్ రావు జగిత్యాల సత్యసాయి మందిరమునకు విచ్చేసి బెజ్జంకి స్కూల్ యొక్క విశేషాలు తెలిపి అడ్మిషన్స్ యొక్క కరపత్రాలను ఆవిష్కరించి అందరికీ పాఠశాల విశిష్టత ను తెలిపారు పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జులై మరియు ఆగష్టు వరకు కూడా నూతన అడ్మిషన్స్ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు మరియు భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి 100వ పుట్టు పండుగ సందర్భంగా ఈ విద్యా సంవత్సరం 2025-26 లో 3,4,5 తరగతుల్లో నూతన అడ్మిషన్ తీసుకునే వారికి 20వేల రూపాయల స్కాలర్షిప్ కూడా ఇస్తామని తెలిపారు కావున ఇట్టి సమాచారం అందరికీ తెలియపరచి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు చేరి ఈ అవకాశాన్ని వినియోగించుకునేలాచూడవలసిందిగా కోరారు.

## రవీంద్ర ప్లే స్కూల్లో ఘనంగా ఆషాఢ మాస బోనాల మహోత్సవం





**జగిత్యాల టౌన్,జులై11,ప్రజాజ్యోతి:**

జగిత్యాల పట్టణంలోని సిద్ధార్థ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో స్థానిక పురాణిపేట రవీంద్ర ప్లే స్కూల్లో ఘనంగా ఆషాఢ మాస బోనాలు కార్యక్రమాన్ని జరిపారు ఈ కార్యక్రమాన్ని ట్రస్మా జిల్లా అధ్యక్షులు బి శ్రీధర్ రావు మరియు పాఠశాల చైర్మన్ మంజుల రమాదేవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాఠశాల నుండి స్థానిక గాజుల పోచమ్మ ఆలయం వరకు పెద్ద సంఖ్యలో ర్యాలీగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు., దీనిలో భాగంగా విద్యార్థులు చేసిన నృత్యాలు పోతరాజు వేషాలు మరియు అమ్మవారి వేషధారణతో ఉన్న చిన్నారులు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను ఎల్లవేళలా చేస్తుంటామని పాఠశాల నిర్వాహకులు సుమన్ రావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మంజుల రమాదేవి మరియు పాఠశాల డైరెక్టర్స్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు బి శ్రీధర్ రావు – రజిత, జె. హరిచరణ్ రావు – మౌనిక, బి. హరిచరణ్ రావు, బి. అజిత, జె. రాజు, కె. కిషన్, రవళిలతో పాటు గాజుల పోచమ్మ ఆలయ చైర్మన్ గాజుల రాజేందర్ ఉపాధ్యాయులు విద్యార్థుల పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ లో "స్వాగతోత్సవ్ - 2025 వేడుకలు

**జగిత్యాల టౌన్,జులై11, ప్రజాజ్యోతి:**



విద్య, విలువల కలయికగా నిలుస్తున్న జ్యోతి హై స్కూల్ ఐ ఐ టి అకాడెమీలో నూతన విద్యార్థుల ఆత్మీయ స్వాగతం సందర్భంగా స్వాగతోత్సవ్ – 2025 ఫ్రెషర్స్ డే వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీచర్లు స్వయంగా తయారు చేసిన గిఫ్టులతో చిన్నారులకు స్వాగతం పలకడం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించే బోనాల నృత్యం స్త్రీ సాధికారత పై విద్యార్థుల స్కిట్ ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాయి. మహిళా శక్తిని, సమాజంలో మహిళల స్థానాన్ని చక్కగా వివరించిన నాటిక అందరికి ఓ మంచి సందేశాన్ని ఇచ్చింది కార్యక్రమంలో డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు మాట్లాడుతూ "గత విద్యా సంవత్సరంలో మన విద్యార్థులు ప్రదర్శించిన ఫలితాలు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాయి. 10 వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించడమే కాకుండా మా విద్యార్థులు వివిధ విభాగాల్లో మెరుగైన ప్రతిభను చూపారు అని అన్నారు ఈ విజయాల వెనుక టీచర్ల కృషి, పిల్లల పట్టుదల, తల్లిదండ్రుల సహకారం ఉన్నదని" గర్వంగా వుంది అని అన్నారు అలాగే పాఠశాల వాతావరణం పిల్లల భద్రతతో పాటు సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా ఉంటుంది. కొత్తగా చేరిన విద్యార్థులందరికీ జ్యోతి కుటుంబంలో హృదయపూర్వక స్వాగతం. మీరు మీ కలలు నెరవేర్చుకునే పయనంలో మేమంతా మీతో ఉన్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు,

## భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి గురు పూర్ణిమ వేడుకలు



**జగిత్యాల టౌన్,జులై11,ప్రజాజ్యోతి:**

జగిత్యాల పట్టణంలోని సత్యసాయి మందిరంలోశు క్రవారంరోజునసాయినాథుని దివ్య ఆశీస్సులతో గురువారం గురుపూర్ణిమ సందర్భంలో శుక్రవారం రోజునభగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారుసాయంత్రం 5.15 గంటలకు సామూహిక వేద పారాయణం చేసిసాయంత్రం 6.30 గంటకు ప్రత్యేక భజన చేశారు తదుపరి సాయంత్రం 7.00 గంటకు సత్సంగం మరియు బాలవికాస్ పిల్లలచే డాన్స్ కార్యక్రమంలను నిర్వహించారు.సాయంత్రం 7.30 గంటలకు "16 మంది గురువులకు గురువందనం కార్యక్రమంలో భాగంగా సర్టిఫికెట్, శేషవస్త్రం మరియు స్వామివారి జ్ఞాపికతో సత్కరించారు తదుపరి స్వామివారికి హారతిమరియు కార్యక్రమానంతరం అందరికీ అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సన్మానాన్ని స్వీకరించిన గురువులు ప్రతి ఒక్కరూ సంస్థ ద్వారా నిర్వహించే వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ వారి సహకారాన్ని అందిస్తున్నవారే వారు చేసే చిరుసేవలకు ఈ రోజు భగవంతుని సమక్షంలో సన్మానింపబడటం చాలా ఆనందంగా ఉందని ముందు సంస్థ ద్వారా నిర్వహించే కార్యక్రమాలలో ఇంకా ఎక్కువభాగస్వాములమవుతామని వారందరూ తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ సద్గురు సత్యసాయి నాథుని దివ్య అనుగ్రహ ఆశీస్సులు నిండుగా ఉండాలని ప్రార్థించారు.

# హాజీపూర రెండవ వార్డ్ ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాల లోమౌలిక సదుపాయాలు కల్పించాలి

**కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు కు వినతి**



**కోరుట్ల జులై 11 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
కోరుట్ల పట్టణంలో రెండో వార్డ్ హాజీపుర ఉర్దూ మీడియం పాఠశాలలు లో మౌలిక సదుపాయాలు కల్పించాలని రెండో వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముఖ్బిద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ వాసిద్ లు కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ మీడియం పాఠశాలలు దాదాపు 79 విద్యార్థిని విద్యార్థులు చదువుతున్నారు పాఠశాల లో మరుగుదొడ్లు లేకపోవడం వల్ల విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారు అలాగే స్కూలుకు ప్రహరీ గోడ లేనందున స్కూల్ ముగిసిన సమయం తర్వాత మందుబాబులు మద్యం తాగి స్కూల్లో బాటిల్లను పగలగొడుతున్నారు కావున వెంటనే హాజీపూర రెండోవార్డ్ ఉర్దూ మీడియం స్కూల్ నిధులు కేటాయించి సమస్య పరిష్కరించాలని కోరారు

# పేద మధ్య తరగతి ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**



**కోరుట్ల జులై 11 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనీ కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేసి 19 లక్షల 46 వేల 500 రూపాయల విలువ గల 40 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ మహాలక్ష్మి పండుగ



**రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం, ప్రజా జ్యోతి: జగిత్యాల జూలై11 :**
రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో శుక్రవారం రోజున శ్రీ మహాలక్ష్మి పండగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. సందర్భంగా గ్రామ ప్రజలందరూ శ్రీ మహాలక్ష్మి గుడికి వెళ్లి ఒడి బియ్యం సమర్పించి కొబ్బరికాయ కొట్టి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ యాదవనేని రాజలింగం, పొట్టవత్తిని నాగభూషణం, అనుమల్ల రాజ్ కుమార్, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు రేపాక మహేష్, రమేష్, రాజేశం, మల్లేశం, రమేష్ సురేష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు సహాయం చేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ



**జగిత్యాల్ టౌన్,జూలై 11, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల పట్టణంలో శుక్రవారం రోజున నాయకులతో కలిసి పరామర్శించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ కావేటి.నవీన్ బిఆర్ఎస్ కార్యకర్త కు ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకొని కుటుంబ పరిస్థితి తెలుసుకొని 10.000/- రూపాయలు ఎల్ రమణ ఆర్థిక సహాయం అందించారు . వీరితో పాటు గట్టు సతీష్ వొళ్లెం మల్లేశం కోటగిరి మోహన్ గాజుల శ్రీనివాస్ మల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ స్పీచ్ అవార్డు అందుకున్న ఏఎన్ఎం శిరీష




**జగిత్యాల టౌన్,జులై11,ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణ మోతెవాడ హెల్త్ సెంటర్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం మాదేశి శిరీష కు ఉత్తమ స్పీచ్ అవార్డు అందుకున్నారు. అలాగె ఉత్తమ నర్సింగ్ ఆఫీసర్ గా ఆయిల్నేని సృజన్ అవార్డు, ఉత్తమ సూపర్ వైజర్ కుద్దుస్,ఉత్తమ ఏ ఎన్ ఎం సరిత, ఉత్తమ ఆశ కార్యకర్త జల తదితరులు అవార్డులు, ప్రశంషా పత్రాలను జిల్లా అధికారుల నుండి అందుకున్నారు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది మోతె వాడ అర్బన్ హెల్త్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్యాశాఖధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్ సృజన్, శిరీష తో పాటుఉత్తమసేవలుఅందించినందులకు అవార్డు లను అందజేశారు.

# మృతుని కుటుంబానికి చేయూత



**కొడిమ్యాల,జూలై 11,(ప్రజాజ్యోతి):**
మండలం పోతారం గ్రామానికి చెందిన మడుగుల శేఖర్ ఇటీవల గుండె పోటుతో మరణించగా వారి కుటుంబాన్ని కోలకాని సత్యం పరామర్శించి 25 కిలోల బియ్యం,వెయ్యి రూపాయల నగదు అందించడం జరిగింది. సతీష్,గంగాధర్,అంజయ్య,సుధాకర్,రాజు,కరుణాకర్,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదు

**-కోరుట్ల సీఐ సురేష్ బాబు**





**కోరుట్ల జులై 11 ప్రజాజ్యోతి ప్రతినిధి:**
నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కోరుట్ల కార్గిల్ చౌరస్తా వద్ద నెంబర్ ప్లేట్ లేని 50 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మద్యం తాగి వాహనాలు నడప రాదని చట్టాన్ని అధికమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలు కోరుట్ల ఎస్ఐ చిరంజీవి, కథలాపూర్ ఎస్ఐ నవీన్, మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి లు పాల్గొన్నారు

# కన్నవారిని చంపుతామంటున్న కొడుకు ఎస్పీకి ఫిర్యాదు చేసిన తల్లి తండ్రి



జగిత్యాల టౌన్ జులై 8:
మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన సురకంటి భూమ రెడ్డి,లక్ష్మీ అనే వృద్ధ తల్లిదండ్రులను కొడుకు లింగారెడ్డి,కోడలు పుష్పలత,మనుమడు రంజిత్ లు చంపుతామని బెదిరింపులకు గురిచేస్తున్నారని మంగళవారం జిల్లా ఎస్పీకి,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా సంఘానికి ఫిర్యాదు చేశారు.ఆ వినతిపత్రాల్లో తమ పేరు మీదున్న భూములను వారి పేరు మీద మార్చాలని,రైతు బంధు డబ్బులు వారికే ఇవ్వాలని తరచుగా కొట్టుతూ,చంపుతామని బెదిరింపులు చేస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని కోరారు.వీరి ఫిర్యాదు మేరకు కోరుట్ల ఆర్డీవో కార్యాలయంలో వృద్ధుల సంరక్షణ కింద కేసు దాఖలు చేశామని ,వేధింపులు మానక పోతే 3 మాసాల జైలు శిక్షతో పాటు జరిమానాకు వారు చట్ట ప్రకారం గురవుతారని సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి లు పేర్కొన్నారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షనర్ల హక్కు.. హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**- టీపీసిఏ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**



జగిత్యాల టౌన్ జులై 11:
ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగులకు చెల్లించాల్సిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ప్రభుత్వం నుంచి పొందడం వారి హక్కని తమ అసోసియేషన్ సభ్యుల తరపున వేసిన కేసులో హైకోర్టు తీర్పునిచ్చిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘ భవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఉచితాలపై ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైందని,ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఉద్యోగుల్లో,పెన్షనర్లలో అసంతృప్తి పెరిగే ఆస్కారం వుంటుందని ,ఆ రిటైర్మెంట్ ఉద్యోగులకు రెండునెలల్లోగా ప్రయోజనాలు చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథమ్,ఉపాధ్యక్షులు ఎం.డి.యాకూబ్, వెల్మల ప్రకాష్ రావ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,కే.సత్యనారాయణ,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,ఉప్పుగళ్ల మురళీధర్,బొబ్బటి కరుణ,విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తో సామాజిక న్యాయం

**-42 శాతం రిజర్వేషన్ అమలుకు తీర్మానంలో సంబురాలు**

**-ఇందిరా భవన్ నుండి తహసీల్ చౌరస్తా వరకు ర్యాలీ -టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ**



జగిత్యాల టౌన్,జులై 11, (ప్రజాజ్యోతి):
జగిత్యాల జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీ సీ నాయకులు సంబురాలు నిర్వహించారు.స్థానిక ఇందిరా భవన్ లో టపాసులు పేల్చి, నినాదాలు చేస్తూ, ఇందిరా భవన్ నుండి స్థానిక తహసీల్ చౌరస్తా వరకు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని, నినాదాలు చేస్తూ ర్యాలీ గా తరలివెళ్ళి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం తోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల సాధన కోసం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని,ఎన్నికల ప్రణాళిక లో కామారెడ్డి డిక్లరేషన్ లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ తెర పైకి తీసుకు వచ్చామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని చేసేందుకు రాష్ట్ర శాసన సభలో తీర్మానం చేసి ఆమోదించడంతోపాటుశాసన మండలి లో ఆమోదం చేసి కేంద్రానికి పంపినారు.బలహీన వర్గాల ప్రజలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీ ఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి నివేదించారనీ, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు 9 వ షెడ్యూల్ లో చేర్చాల్సిన బాధ్యత కేంద్రం పై ఉండగా, చలనం లేదు.ఏ బిల్లు పై అయినా మూడు నెలల్లోపు నిర్ణయం చెప్పాలనీ సుప్రీమ్ కోర్టు తీర్పు చెప్పిన నేటికి కేంద్ర ప్రభుత్వం తన వైఖరి ప్రకటించలేదన్నారు. చట్టపరంగా బలహీన వర్గాల జనాభా పరంగా హక్కులు కల్పించేలా కృషి చేయాలి.బీసీ రిజర్వేషన్ పెంపు పై భారత సమాజం హర్షం వ్యక్తం చేస్తుంది.రాహుల్ గాంధీ ఆలోచన విధానం బలహీన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించేలా ఎన్ని కుట్రలు చేసినా రిజర్వేషన్ అమలు ఆగేది లేదు అని స్పష్టం చేశారు.గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు కాగా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 22 శాతం కుదించబడింది.గత ప్రభుత్వం జగిత్యాల మండల పరిషత్ అధ్యక్ష పదవి బలహీన వర్గాలకు కేటాయించినా చట్టంలోని సాంకేతిక లోపాలు సవరించలేదు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, చట్టంలో మార్పులు చేసి, బలహీన పార్టీ హక్కులు కాపాడామని స్పష్టం చేశారు.ప్రపంచంలో అగ్రగామిగా నిలువడానికి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ రాజ్యాంగమే కారణం.రాజ్యాంగ విలువలను కాపాడినవారే నిజమైన భారత పౌరులు.రాజ్యాంగాన్ని కాపాడితేనే సామాజిక న్యాయం సాధ్యం అవుతుంది.బలహీన వర్గాల ప్రజలకు జనాభా కు అనుగుణంగా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టామని, బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం కట్టుబడి ఉన్నామని, రాహుల్ గాంధీ ఆలోచన విధానం అందరికి ఆదర్శం.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకుఆటంకాలు సృష్టిస్తే బలహీన వర్గాల ద్రోహిగా మిగిలి పోతారు.సామాజిక న్యాయం సాధన దిశగా నా వంతు గా కృషి చేస్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.

# జగిత్యాల పట్టణంలో పోలీసుల స్పెషల్ డ్రైవ్



జగిత్యాల టౌన్, జులై11, ప్రజాజ్యోతి:
జగిత్యాల పట్టణంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచనల మేరకు డీఎస్పీ జగిత్యాల సూచనలతో శుక్రవారం రోజున పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన టౌన్ సిఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ పట్టణంలో నెంబర్ ప్లేట్ బండి పత్రాలు సరిగ్గా లేని 70 వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేసి వారికి చలాన్లు విధిస్తూ వాహనదారులకు నెంబర్ ప్లేట్ కచ్చితంగా అమర్చుకోవాలని కౌన్సిలింగ్ నిర్వహించారు ఇకపైన జగిత్యాలలో వాహందారులందరూ నెంబర్ ప్లేట్లు సరిగా ఉండే విధంగా చూసుకుంటూ ట్రాఫిక్ రూల్స్ ని క్రమం తప్పకుండా పాటించాలని తెలిపారు.

## జగిత్యాలఎస్ కె ఎన్ ఆర్ కళాశాల 60 సంవత్సరాలు పూర్తి

జగిత్యాల అర్బన్,జులై11,ప్రజాజ్యోతి:జగిత్యాల పట్టణంలోనిఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల జగిత్యాలలో కళాశాల 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ, జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్



సంజయ్ కుమార్ సందర్శించారు.60 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల ఆవిర్భవించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ త్వరలో సమావేశమై 60 వసంతాల ఉత్సవాలను కళాశాలలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, కళాశాల అభివృద్ధికి ఒక్కొక్కరు లక్ష రూపాయల చొప్పున విరాళాలను ప్రకటించారు. కళాశాల పూర్వ విద్యార్థులు కూడా 60 వసంతాల సందర్భంగా కళాశాల అభివృద్ధికి తమ వంతుగా విరాళాలు మరియు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. త్వరలో నిర్వహించబోయే ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని పిలవాలని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కళాశాలలో అడ్మిషన్లు పెంపొందించుటకై కావాల్సిన కార్యాచరణ తెలిపారు .కళాశాల ఆవరణలో హాస్టల్ వసతి, ఆడిటోరియం భవన నిర్మాణం, నూతన పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు, అధ్యాపక పోస్టుల భర్తీ కొరకై త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించి అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఏ. అశోక్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్న వసతులు, కోర్సులు, అడ్మిషన్ల కొరకై తీసుకుంటున్న చర్యలను వారికి నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు శ్రీనివాస్, రాజు, సాయి మధుకర్, గోవర్ధన్, సురేందర్, శ్రీనివాస్, విద్యార్థులు, ఎన్సిసి క్యాడేట్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేడు జగిత్యాల పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల టౌన్, జులై11,ప్రజాజ్యోతి:
జగిత్యాల పట్టణంలోని కొన్ని వార్డుల్లో 2025 జులై 12. రెండవ శనివారం ఉదయం 09:00 గంటల నుండి ఉదయం 11:00 గంటల వరకు జగిత్యాల 33/11 కె వి టౌన్ సబ్స్టేషన్ మెయింటనెన్స్ దృష్యా జగిత్యాల పట్టణం లో గల జగిత్యాల టౌన్1 సెక్షన్ పరధిలో రాంబజార్,పురాణిపేట, ఎల్ జి రామ్ లాడ్జ్ ఏరియా,అంగడి బజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్ ఏరియా, కృష్ణనగర్, అరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, టాక సంధి , సాయిరాం నగర్, కరీంనగర్ రోడ్డు, గోవింద్ పల్లి, గణేష్ టెంపుల్ ఏరియా, బైపాస్ రోడ్డు, శ్రీరాం నగర్, వెంకటాద్రినగర్ ఏరియా లలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునుఅని జగిత్యాల విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజినీర్ ఎ రాజారెడ్డి తెలిపారు కావున వినియోగదారులు సహకరించగలరు అని కోరారు.

# జగిత్యాలలో నకిలీ పైపుల విక్రయాలు వినియోగదారుల ఆవేదన

**- అసలు నకిలీ వస్తువులు తేడా లేకుండా అమ్ముతున్న వ్యాపారులు**

**- జగిత్యాలలో నకిలీ పైపులు విక్రయాలువినియోగదారుల ఆవేదన - అసలు చాటున నకిలీ వస్తువులు అమ్మకం**



**జగిత్యాల టౌన్ , జూలై 11, ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలోని హనుమాన్ ఎలక్ట్రిక్ షాప్ లో నకిలీ పైపులువిక్రయిస్తున్నారన్నఆరోపణలవినిపిస్తున్నాయి. ఓవినియోగ దారుడు తన కొత్తగా నిర్మిస్తున్న ఇంటికి అవసరమైన ప్లంబింగ్ సామాగ్రిని ఇదే షాప్ నుండి కొనుగోలు చేసినట్టు తెలిపారు. అతను చెప్పిన వివరాల ప్రకారం, ఆశీర్వాద్ కంపెనీకి చెందిన 25 పైపులు కొనుగోలు చేయగా, చివరికి మిగిలిన ఐదు పైపుల్లో నకిలీ అనుమానంతో ప్లంబర్‌ను సంప్రదించగా, వాటిలో రెండు ఒరిజినల్, మూడు నకిలీ అని తేలినట్టు సమాచారం. మిగిలిన పైపులు ఇప్పటికే ఇళ్ల నిర్మాణంలో వినియోగించ బడినవిగా తెలిపారు. వినియోగదారుడు షాపు యజమానిని నిలదీయగా, “మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి” అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు తెలిపారు ఇదే షాప్ నుండి గత ఆరు నెలల క్రితం బ్రాండెడ్ కంపెనీకి చెందిన వైరింగ్ కోసం అడిగినపుడు, అదే పేరుతో నకిలీ వైరింగ్ సరఫరా చేశారన్న ఆరోపణ కూడా ఉంది అని ఒక వినియోగదారుడు చెప్పినట్టు తెలుస్తోంది. ఈ విషయం పై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మరియు విజిలెన్స్, సేల్ ట్యాక్స్ అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, నకిలీ సామానుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో బలహీన వర్గాలకు సామాజిక న్యాయం

**- స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలు - కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొమ్మటి వెంకన్న గౌడ్**



**జమ్మికుంట, జూలై11 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గానికి న్యాయం చేకూర్చడం కోసం మొదటి నుంచి పోరాడి 40 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో అమలకు కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొమ్మటి వెంకన్న గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేస్తామని చెప్పిన మాట పొన్నం నిలబెట్టుకుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కూడా పెప్పర్ స్ప్రే లను సైతం లెక్కచేయకుండా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చేశాడని గుర్తు చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో బీసీలకు న్యాయం చేకూర్చడం కోసం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించి శుక్రవారం క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తెలుపుటకు కృషి చేయడంలో ముఖ్య పాత్ర వహించారని తెలిపారు.

# స్టాఫ్ రిపోర్టర్ బందెల రాజశేఖర్ కు 25 వేల ఎల్ఓసి పత్రం

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అందజేత**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 11**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాజు పల్లి గ్రామానికి చెందిన స్టాఫ్ రిపోర్టర్ బందేల రాజశేఖర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయాడు బాధితునికి రూపాయలు 25000 ఎల్ఓసి పత్రాన్ని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల ఆర్కే గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో శుక్రవారం రోజున బాధితుడికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు యూనియన్ నాయకులు కుమ్మరి ముఖేష్ బందెల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం



**హసన్‌పర్తి, జూలై-11(ప్రజాజ్యోతి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సభ్యులకు హసన్‌పర్తి మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి నేతృత్వంలో టపాసులు కాల్చి, పాలాభిషేకం చేసి ఆనందోత్సాహంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లను కల్పించేందుకు ముఖ్యమంత్రి చొరవ తీసుకున్నారు. గతంలో బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన హామీ ప్రకారం ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం అభినందనీయం అన్నారు. 2018 చట్టాన్ని సవరించిన ప్రభుత్వండా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన సమావేశంలో బీసీలకు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో న్యాయం కల్పించాలన్న దిశగా చర్యలు తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నాం. ఇప్పటికే శాసనసభ బిల్లును ఆమోదించి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి నివేదించడం తెలిసిందే. ఈ నిర్ణయం సామాజిక న్యాయానికి కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, మంత్రివర్గ సభ్యులకు, స్థానిక ఎమ్మెల్యే నాగరాజుకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బీసీల హక్కుల కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి బీసీ సామాజిక వర్గం మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హనుమకొండ కిసాన్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేలపల్లి తిరుపతి, 66వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు, గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు**



**కోరుట్ల జులై 11 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ వెంకటేష్ గౌడ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీరు అందించాలి

**బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ యు కుమార్**

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 11



వర్షాలు సకాలంలో కురువక రైతులు నార్లు పోసి నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారని కాల్వల గుండా నీరు విడుదల చేస్తే నాట్లు వేసుకుందామని రైతులే ఎదురు చూస్తున్నారని బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ యు కుమార్ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు ఆయన కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ప్రజా జ్యోతి విలేకరితో శనివారం రోజు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పోసుకున్న నార్లు వయసు ఎక్కువై సక్రమంగా పంట రాదని దీనితో రైతులు ఆర్థికంగా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు చర్య తీసుకొని ఎస్సారెస్పీ కాలువల గుండా నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**జమ్మికుంట, జూలై11(ప్రజాజ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై టిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసే అసత్య ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోలుగూరి సదయ్య డిమాండ్ చేశారు. జమ్మికుంట విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గురువారం మల్లాపూర్ మండల్ లో బిఆర్ఎస్ పార్టీ సభలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పైన ఓటుకు నోటు కేసు తో పాటు 89 కేసులు ఉన్న వ్యక్తి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఉండడం దురదృష్టకరమని ఒక తప్పుడు ఆరోపణ చేశారు అన్నారు.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీస్ ఆఫీసర్ గా పని చేసిన మీకు తెలువదా కేసులు కోర్టులో పెండింగ్ ఉండగా ఎలాంటి తీర్పులు రాకుండగా... ఒక వ్యక్తిని దోషి అని ప్రకటించడం నేరమని తెలవదా అని ప్రశ్నించారు... ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గతంలో బీఎస్పీ పార్టీ అధ్యక్షులుగా వ్యవహరించేటప్పుడు పది సంవత్సరాల్లో తెలంగాణలో కేసీఆర్ పాలన నిరంకుశ విధానాలు మాట్లాడి ఇప్పుడు కెసిఆర్ మెప్పు కొరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పై అసత్యం మాట్లాడుతున్నారని అన్నారు.